క్లుప్తంగా

ఒకటి నుంచే పెన్షన్‌లు పంపిణీ చేయండి

● జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు అర్బన్: అక్టోబర్ 1న ఉదయం 5 గంటల నుంచే పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శనివారం పెన్షన్ల పంపిణీపై మండల స్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా సెలవు కావడంతో 1వ తేదీనే పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2,88,144 మంది పెన్షన్ లబ్ధిదారులున్నారని వారికి కేటాయించిన రూ.122.64 కోట్లు ఈ నెల 30వ తేదీనే బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేసుకోవాలని సూచించారు. పంపిణీ పర్యవేక్షించేందుకు ఎంపీడీఓ కార్యాలయాల్లో కంట్రోలు రూము ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047కు సంబంధించి ఏయే రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలో ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. ప్రతి సచివాలయ ఉద్యోగి కనీసం 100 మందిని సర్వే చేసి అభిప్రాయం సేకరించాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ వసుంధర, జెడ్పీ సీఈఓ చిరంజీవి, ఎల్‌డీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను వినియోగించుకోవాలి

దర్శి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్న జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ కవిత శనివారం ఒక ప్రకటనలో కోరారు. జాబ్‌మేళలో అరబిందో ఫార్మా, డీమార్ట్, మాస్టర్‌మైండ్స్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పదో తరగతి నుంచి పీజీ అర్హత కలిగిన 19 ఏళ్ల నుంచి 30 ఏళ్ల అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా ఉపాధి కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్, ట్రైనింగ్ కో ఆర్డినేటర్‌లు డాక్టర్ ఏ.నగేష్, ఎస్.రమేష్ 92474 33273, 99499 14337 నంబర్లు సంప్రదించాలని కోరారు.

భోజనం నాణ్యంగా ఉండాలి



మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ఎంఈఓ ఇందిర

పుల్లలచెరువు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎంఈవో ఇందిర సూచించారు. శనివారం మండలంలోని గంగవరం, రాచకొండ పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని విద్యార్థుల వివరాలతో కూడిన రికార్డులు తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలన్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిలో సామర్థ్యాలను పెంచేలా చూడాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ప్రభుత్వ నియమాలను అనుసరించి రుచికరమైన భోజనం అందించాలన్నారు. పాఠశాలల్లో రోజూ ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతే పిల్లలకు వడ్డించాలన్నారు. సమయపాలన పాటిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలకు రావాలన్నారు.

నిత్యం అందుబాటులో ఉంటా!

- పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం
- ఎమ్మెల్యే అభ్యర్థులకన్నా 52వేల మంది ఓటర్లు అధికంగా నాకు మద్దతు పలికారు
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర రెడ్డి



పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షిస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఒంగోలు: స్థానిక పార్లమెంట్ పరిధిలోని ప్రతి నాయకుడు, కార్యకర్తకు నిత్యం పార్టీ జిల్లా కార్యాలయంలోనే అందుబాటులో ఉంటానని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయన కొద్దిసేపు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో తనకు ఎమ్మెల్యే అభ్యర్థులకన్నా 52 వేలమంది ఓటర్లు అధికంగా తనకు మద్దతు పలికారన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో సైతం 3వేల మందికిపైగా తనకు ఓటేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు పార్టీ కార్యాలయంలోనే నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు పలికిన ఓటర్లకు సేవ చేసేకునే భాగ్యాన్ని వదులుకోనన్నారు. ప్రస్తుతం పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. పార్టీకి అంకిత భావంతో ఉన్న కార్యకర్తల జోలికి టీడీపీ కూడా నేరుగా రాలేదని, ఒక వేళ ఎవరైనా అధికారులను అడ్డం పెట్టుకుని ఇబ్బంది పెట్టాలని చూస్తే మాత్రం న్యాయబద్ధంగా పోరాడతామన్నారు. అలాంటి అధికారులు రిటైర్డ్ అయినా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్నారు. కొంత మంది కార్పొరేటర్లు తల్లిలాంటి పార్టీని వీడారని, అయినా వాళ్లు తప్పు తెలుసుకుని పశ్చాత్తాపంతో తల్లి చెంతకు తిరిగి వస్తారని భావిస్తున్నామంటూ నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పించారు.

గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి

- వారికి లైసెన్స్‌లు ఇవ్వాలి
- లోన్లు ఇచ్చి ఆర్థికంగా ఎదిగేలా ఆదుకోవాలి
- కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్



సమావేశం నిర్వహిస్తున్న జాటోత్ హుస్సేన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా

కొత్తపట్నం: గిరిజన సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ కృషి చేస్తుందని కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలో రంగాయపాలెం తుఫాన్ షెల్టర్‌లో శనివారం యానాది సామాజికవర్గం వారితో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ముందుగా యానాది వాసుల సమస్యలు గురించి తెలుసుకున్నారు.

ఆ ప్రాంత యానాది వాసులు మాట్లాడుతూ బకింగ్ హామ్ కెనాల్‌ను ఆధారంగా చేసుకుని చేపలు పట్టేవారికి లైసెన్సులు మంజూరు చేయాలని కమిషన్ సభ్యులు దృష్టికి తీసికెళ్లారు. జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ వెంటనే బకింగ్‌హామ్ కెనాల్ పరిధిలో చేపలు పట్టే వృత్తిపై ఆధారపడి జీవించే వారికి లైసెన్సులు మంజూరు చేయాలని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఆవుల చంద్రశేఖర్‌రెడ్డిని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ తెగల కమిషన్ ఉందన్న విషయం ఇప్పటికీ వారిలో ఎక్కువమందికి తెలియదని.. దీనిపై అవగాహన కల్పించాలని చెప్పారు. పట్టిన చేపలు తీసుకోవాడానికి ద్విచక్రవాహనాలు, సైకిల్ కూడా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నెల రోజుల్లోపు తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి అర్హులకు పంపిణీ చేస్తారన్నారు. పట్టిన చేపలను తెచ్చుకునేందుకు ఎలక్ట్రికల్ వాహనాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలయినా ఆదివాసీలయుల సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం గుర్తించి రాష్ట్రపతి ఆదివాసీ.. బిడ్డలకు ఇవ్వడం సంతోషకరమైన విషయమని తెలిపారు. లైసెన్స్‌లు ఇస్తే జీవితాంతం అధికారులను గుర్తిపెట్టుకుంటారన్నారు. షెడ్యూల్డ్ తెగలకు కార్పొరేషన్ నిధులు కోట్లు మురిగిపోతున్నాయన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు. మీ పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, మత్స్యశాఖ జేడీ ఆవులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథరావు, తహసీల్దార్ మధుసూధన్‌రావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ సభ్యులు, రంగాయపాలెం సర్పంచ్ గాలి స్వరూప, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, జిల్లా బీజేపీ అధ్యక్షుడు శివారెడ్డి, సత్యం, యానాది కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎన్నోసార్లు అడిగి అలిసిపోయాం

యానాదులకు లైసెన్స్‌లు గురించి 15 సంవత్సరాల పాటు అడిగి అలసిపోయామని.. ఇప్పుడు ఏమి ఇస్తారని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, ఆఫీసులు చుట్టూ తిరిగి చెప్పులు అరిగిపోయేలా తిరిగామన్నారు. ఇటువంటి సమావేశాలు చాలా సార్లు పెట్టారని.. కానీ లైసెన్స్‌లు మాత్రం ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడేమి ఇస్తారు అని ప్రశ్నించారు. లైసెన్స్‌లు ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు కోల్పోతున్నామని వాపోయారు. ఇప్పటి కై నా లైసెన్స్‌లు ఇచ్చి ప్రభుత్వ నుంచి వచ్చే రాయితీలను వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపడాలి

ఒంగోలు అర్బన్: గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని.. అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ సూచించారు. శనివారం ప్రకాశం భవనంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజనుల అభివృద్ధి కోసం అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి అమలు చేస్తునన కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో గిరిజన కుటుంబాలకు అందేలా పక్కాగా అమలు చేయాలన్నారు. గిరిజన స్థితిగతులను ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుని ఆయా వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చెంచు గూడేల్లో మౌలిక వసతులు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జన్‌మన్ కార్యక్రమం కింద చెంచుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు పలువురు గిరిజన ప్రజలు వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ అట్రాసిటీ కేసులకు సంబంధించిన బాధిత కుటుంబాలకు పరిహారం అందాల్సి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ బోగస్ కుల ధ్రువీకరణతో ప్రభుత్వ ఉద్యోగాలు పొంది ఉన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భూ సమస్యలు ఉన్నట్లు కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, ఐటీడీఏ పీఓ సురేష్‌కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథరావు, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



గిరిజన సమస్యల గురించి మాట్లాడుతున్న షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్



గిరిజన సమావేశానికి హాజరైన యానాదులు

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

● ఆత్మ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యేశ్వరరావు

దర్శి: ప్రస్తుతం ఉన్న పంటల్లో సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు వ్యవసాయాధికారులకు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వరప్రసాద్‌రావు అధ్యక్షతన శిక్షణ సందర్శన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సబ్‌డివిజన్ పరిధిలో వ్యవసాయాధికారులంతా రైతులకు అవసరమైన సాంకేతిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం అదనపు సంచాలకులు రామ్మోహనరావు మాట్లాడుతూ రైతులకు ఎరువులు, పురుగు మందులు వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. తద్వారా సాగు కర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ కంది, వరి లో చేసుకోదగ్గ ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. రబీ పంటలుగా వేసుకోదగ్గ మినుములు, శనగ పంటల్లో రకాలు, కలుపు నివారణ గురించి వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వరప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ మిరప, కూరగాయలు పంటల్లో పురుగులు, తెగుళ్ల నివారణ యాజయాన్య పద్ధతుల గురించి వివరించారు. కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, సింగరాయకొండ, ఒంగోలు అదనపు వ్యవసాయ సంచాలకులు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న వ్యవసాయ సమస్యలు శాస్త్రవేత్తలకు వివరించారు.

రామిరెడ్డి మృతి వైఎస్సార్ సీపీకి తీరని లోటు



రామిరెడ్డికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

తాళ్లూరు (దర్శి): మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి మృతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. తాళ్లూరులో రామిరెడ్డి దశదిన కర్మకు ఆమె శనివారం హాజరయ్యారు. రామిరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రామిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ తూము శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

త్రిపురాంతకం: యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో విద్యార్థులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. త్రిపురాంతకం మండలం విశ్వనాథపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఖోఖోలో నందిని, నవీన, ప్రనతి, శివరామకృష్ణ, హరీష్, కృష్ణ, లక్ష్మీరంగ ఎంపికయ్యారు. డిస్కస్ త్రోలో నందిని, రాజ్యలక్ష్మి, హైజంప్, లాంగ్‌జంప్‌లో టి. అమూల్య, ట్రిబుల్ జంప్‌లో శివరామకృష్ణ, విజేతలుగా నిలిచి జిల్లాలో ఆడేందుకు ఎంపికయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, పీడీ కోటేశ్వరరావు ఉపాధ్యాయులు అభినందించారు.

మార్చి నాటికి ఇళ్లు పూర్తి చేసుకోండి

కురిచేడు: ప్రభుత్వం నుంచి మంజూరైన ఇళ్లు మార్చి నెలలోపు పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ జి.రజనికుమారి లబ్ధిదారులను కోరారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మన ఇల్లు–మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల అవగాహన సదస్సు మండలంలోని ఆవులమందలో శనివారం హౌసింగ్ ఏఈ మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ గృహనిర్మాణ శాఖ, ప్రధాన మంత్రి ఆవాస యోజన ద్వారా మంజూరైన వాటిని త్వరితగతిన పూర్తి చేసుకుని సొంతింటి కల నెరవేర్చుకోవాలన్నారు. మండలంలో గృహనిర్మాణ శాఖ ద్వారా 678 ఇళ్లు మంజూరయ్యాయని, వాటిల్లో 429 పూర్తయినట్లు హౌసింగ్ ఏఈ మనోహర్ తెలిపారు. మిగిలిన 249 వివిధ దశలలో ఉన్నట్లు చెప్పారు. లబ్ధిదారులకు అవసరమైన సామగ్రి సిమెంటు, స్టీలు, ఇసుక సకాలంలో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకోవాలని కోరారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ మరియదాసు, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి భగత్‌సింగ్



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

దర్శి: దేశం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ అని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య అన్నారు. స్థానిక బీసీ హాస్టల్లో భగత్ సింగ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులో ఉరికొయ్యను ముద్దాడిన ధీరుడని కొనియాడారు. డీవైఎఫ్‌ఐ నాయకులు కంట వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికి వెళ్లే లోపే కబళించిన మృత్యువు

● ఆగి ఉన్న లైలాండ్ వాహనాన్ని ఢీకొట్టి మోటార్ సైక్లిస్ట్ మృతి



ఘటనా స్థలం వద్ద పడి ఉన్న మృతుడు

పొమూరు: ఆగిఉన్న వాహనాన్ని ఢీకొట్టిన మోటార్ సైక్లిస్ట్ మృతి చెందిన ఘటన శనివారం రాత్రి రావిగుంటపల్లె సమీపంలో 565 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై టి.కిషోర్‌బాబు తెలిపిన వివరాలు.. మండలంలోని రావిగుంటపల్లె కొత్తపల్లె గ్రామానికి చెందిన తాతిరెడ్డి వీరనారాయణ రెడ్డి సమీపంలోని అడ్డరోడ్డు వద్ద వ్యక్తిగత పనిపై వెళ్లి పనిముగించుకుని తిరిగి బైక్‌పై ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. అప్పటికే జాతీయ రహదారిపై మరమ్మతులకు గురై ఒక మినీ ట్రాలీ వాహనం ఆగిపోగా దానిని తీసుకుపోయేందుకు వాహనదారులు అశోక్ లేలాండ్ వాహనం తెచ్చి మరమ్మతులకు గురైన వాహనానికి తాడుతో కడుతున్నారు. అదేసమయంలో అడ్డ రోడ్డు నుంచి బైక్‌పై వస్తున్న తాతిరెడ్డి వీరనారాయణ బైక్ అదుపుతప్పి లేలాండ్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వీరనారాయణరెడ్డి (33) రోడ్డుపై పడి తలకు తీవ్రగాయాలై పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఒడిస్సాలో బొరుగుల బట్టీ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడున్నారు.

ఇంటికి కిలోమీటర్ దూరంలో ఉండగా..

తాతిరెడ్డి వీరనారాణరెడ్డి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న తన ఇంటికి కేవలం నిముషాల్లో పోయేవాడు. ఇంతలో రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మరో 10 నిమిషాల్లో భర్త ఇంటికి వస్తాడనుకుని ఎదురు చూస్తున్న భార్య, నాన్న ఇంటికి వస్తాడని ఎదురుచూస్తున్న పిల్లలకు మృతి వార్త తెలియడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా సోమవారం ఒడిస్సాలోని బొరుగుల బట్టీ వద్దకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఎస్సై ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కనిగిరికి తరలించనున్నారు.

పురుగుమందు తాగి యువకుడు మృతి



మృతి చెందిన సత్యనారాయణ

బేస్తవారిపేట: పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన బేస్తవారిపేట మండలంలోని పందిళ్లపల్లె టోల్ ప్లాజా సమీపంలో హౌసింగ్ లేఅవుట్ వద్ద శనివారం జరిగింది. బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండంకు చెందిన మోక్షగుండం సత్యనారాయణ (32) గత కొన్నేళ్లుగా బేస్తవారిపేట బార్బర్ షాప్ పెట్టుకుని జీవిస్తున్నాడు. మద్యానికి అలవాటు పడటం, అప్పులతో తీవ్ర మనోవేదనతో ఒత్తిడికి గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 2వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. హైదరాబాద్‌లో బార్బర్ షాపులో పనిచేస్తున్నానని ఫోన్‌లో భార్య తులసీకి చెప్పాడు. కాగా పందిళ్లపల్లె టోల్‌ప్లాజా సమీపంలో హౌసింగ్ లేఅవుట్‌లోని ఓ అసంపూర్తి గృహంలో గుర్తు తెలియని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. మృతదేహం పక్కన పురుగుమందు డబ్బా, మద్యం సీసా ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి జేబులో ఉన్న ఆధార్‌కార్డు ప్రకారం మోక్షగుండం సత్యనారాయణగా గుర్తించారు. పోలీసులు మృతుడి తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, మహాలక్ష్మిలకు సమాచారం అందించారు. మృతుడికి ఇద్దరు పిల్లలున్నారు. ఎస్సై ఎస్వీ రవీంద్రా రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే



ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్‌ఐ

త్రిపురాంతకం: రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్‌తో వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ జి.అసాన్, ఎస్‌ఐ శివ బసవరాజు పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ పై ప్రయాణించే వారు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. బైక్‌పై ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ తప్పని సరన్నారు. అదే విధంగా ఆటోల్లో మితిమీరిన వేగంతో ప్రయాణం చేయరాదన్నారు. వాహనదారులు హైవేలపై ప్రయాణించే సమయంలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సీఐ అసాన్, ఎస్‌ఐ శివ బసవరాజు వారికి వివరించారు.

స్వచ్ఛత..అన్నింటా ఆరోగ్యం

కురిచేడు: స్వచ్ఛత అనేది అన్నింటా ఆరోగ్యానికి దోహదం చేస్తుందని మండలంలోని బోధనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడియం పాపారావు తెలిపారు. శనివారం పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. విద్యార్థులు పచ్చని చెట్లు–ప్రగతికి మెట్లు, పరిసరాల పరిశుభ్రత–మనందరి బాధ్యత, ఒకటే మాట–అందరిది పరిశుభ్రత బాట అంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి జెస్సీ గ్లోరి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి


దర్శి: గుడి వద్ద మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పక్కన వైఎస్సార్ సీపీ నేతలు


దర్శి: ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


పుల్లలచెరువు: పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


తాళ్లూరు: గుంటి గంగ ఆలయంలో పూజలు చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

● జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి ప్రత్యేక పూజలు

దర్శి: సీఎంగా ఉన్న చంద్రబాబు పాపాలు రాష్ట్ర ప్రజలకు తగలకుండా ఉండాలని కోరుతూ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చలివేంద్ర పంచాయతీ పరిధి వెంకటాచల క్షేత్రంలో శ్రీ లక్ష్మీ పద్మావతీ అమ్మవారు సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఆలయంలో వైఎస్సార్ సీపీ నాయకులతో పాటు బూచేపల్లి వెంకాయమ్మ ఆలయానికి చేరుకుని గోవింద నామాలతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం నాయకులంతా ఆలయం ముందు ధ్వజ స్తంభం వద్ద కొబ్బరి కాయలు కొట్టారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరి బాబూరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, వైఎస్సార్ సీపీ నాయకులు కోరె సుబ్బారావు, నల్లదిమ్ము నరసింహారెడ్డి, కుందురు నరసింహారెడ్డి, పాణెం కృష్ణారెడ్డి, కొడవటి జాన్, మజ్జువలి, ఇరుగుల శ్రీనివాసరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, కొల్లా ఉదయ్‌భాస్కర్, దారం వాసుదేవరెడ్డి, పానుగంటి కోటేశ్వరరావు, భవనం కొండారెడ్డి, కేసరి లక్ష్మీరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తాళ్లూరు (దర్శి): పవిత్ర తిరుమల దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు చేసిన దోషపు అనుచిత వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాపాడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి తమ విన్నపాన్ని విన్నవించారు. మండల పార్టీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ గుజ్జుల యోగిరెడ్డి, సర్పంచ్‌లు బ్రహ్మారెడ్డి, చిమటా సుబ్బారావు, ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు యాడిక యలమందారెడ్డి, కొ్రపాటి విష్ణు, ఎంపీటీసీ యోహాను, కుమ్మిత జయరామిరెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవదానం, కటకం శెట్టి శ్రీను, గుజ్జుల వెంకటేశ్వరరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి లతీబు, యత్తపు మధు, గోపు శ్రీనివాసరెడ్డి, గువ్వల వెంకట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


కురిచేడు: కోదండరామాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

కురిచేడు: అబద్ధాల చంద్రబాబుకు బుద్ధిని ప్రసాదించమని మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శ్రీ కోదండరాముడిని వేడుకున్నారు. శ్రీ సీతాసమేత శ్రీ కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు చేయించి అన్నమయ్య లడ్డూలు ప్రజలకు పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరు వైవీ సుబ్బయ్య, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లెం వెంకట నర్సయ్య, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, గోగులమూడి లింగారెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, నాయకులు ఎన్వీ నాగిరెడ్డి, బొమ్మనబోయిన ఆంజనేయులు, ఆవుల వెంకటరెడ్డి, కొలూరి నర్సింహ, నుసుం సుబ్బారెడ్డి, గంథం మోహనకృష్ణ, బల్లిపల్లి సుబ్బారావు, రమణారెడ్డి, మౌలాలీ, అంకె కృష్ణ, పోలెబోయిన పెద్ద పెద్దయ్య పాల్గొన్నారు.


వై.పాలెం: స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పుల్లలచెరువు: తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ఆరోపణలు అబద్ధం అని, స్వామి వారిని అడ్డం పెట్టుకుని మాట్లాడిన మాటలకు రాష్ట్ర ప్రజలను శిక్షించకుండా చూడాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, స్థానిక శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలపై మండల వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక ప్రసన్నాంజనేయస్వామి గుడిలో శనివారం పూజలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గంగవరం సర్పంచ్ వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకుడు ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ గంగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు కాశయ్య, దినేష్ యాదవ్, సుందరరావు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి హయాంలో తిరుమలలోని లడ్డూ ప్రసాదాలు కల్తీ జరిగాయంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన అసత్య ప్రచారాన్ని ప్రక్షాళన చేసేందుకు మండల కేంద్రంలోని శ్రీమండ్లా లక్ష్మీ నృసింహస్వామి ఆలయలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రక్షాళన కార్యక్రమానికి మండలానికి చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఆవరణలోని శివపార్వతులకు సైతం ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ పూజాధిక కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, చంద్రకాంత్‌నాయక్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, లాలూనాయక్, యక్కంటి లింగారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, జోగి వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, అమిరెడ్డి లక్ష్మీరెడ్డి, పల్లా మల్లికార్జున, కిక్కిలి కాశీరావు, దండా సుబ్బారెడ్డి, మొద్దు తిరుపతిరావు, గొల్మారు రాజశేఖర్‌రెడ్డి, చిట్యాల వెంకటేశ్వరరెడ్డి, అలుగుల అక్కయ్య, ఎంపీటీసీలు కిక్కురు నారాయణరెడ్డి, చింతల చెరువు వెంకటరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.


పెద్దారవీడు: తిరుమలనాథస్వామికి పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ముండ్లమూరు (దర్శి): తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేయడం దారుణమని ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని ఉల్లగల్లు శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో చంద్రబాబు తిరుమల లడ్డూపై చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చంద్రబాబు పాపాలు రాష్ట్ర ప్రజలకు తగలకుండా ఉండాలని కోరుతూ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ రత్నరాజు, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ మాజీ కన్వీనర్ మేడికొండ జయంతి, మాజీ మండల కన్వీనర్ సూదిదేవర అంజయ్య, మాజీ సర్పంచ్ గొంది అప్పిరెడ్డి, కొండారెడ్డి, ఎంపీ రమణారెడ్డి, కృష్ణారెడ్డి, రామముసలారెడ్డి పాల్గొన్నారు.

దొనకొండ: తిరుమల లడ్డూపై చంద్రబాబు చేస్తున్న కుటిల దుష్ప్రచారాన్ని ఖండిస్తూ దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఆనంద ఆశ్రమంలో వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. పూజారి మణికంఠశర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తాము వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి అండగా ఉంటూ మండలంలో పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కర్నాటి ఆంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి, కాలూరి రమణయ్య, గుంటు పోలయ్య, పాతకోట కోటిరెడ్డి, మందగిరి ఆంటోబాబు, బాపనపల్లి శ్రీను, బాపనపల్లి ఆంజనేయులు, కన్నెధార వెంకట సుబ్బయ్య, గొంగటి పోలిరెడ్డి, వినుకొండ కొండలరావు, ఎగ్గోని కృష్ణారెడ్డి, డి.నాసరరెడ్డి, వల్లపునేని వీరాచారి, పిక్కిలి అంకయ్య, ప్రసాద్, బత్తుల వెంకట సుబ్బయ్య, కసిబిసి నాగరాజు, తాల్లూరి నగేష్, విప్పర్ల సుబ్బయ్య, కందుల వెంకటేశ్వరరెడ్డి, రామగిరి హుస్సేన్, మైలా రామసత్యం, యామని బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపుర సుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం ఆలయాల్లో కలియుగదైవం శ్రీవెంకటేశ్వరస్వామిని, లడ్డూను తన నీచ రాజకీయాల కోసం అప్రతిష్టపాలు చేసినందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపినట్లు నాయకులు తెలిపారు. వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు దగ్గుల గోపాల్‌రెడ్డి, నక్క చిన్నత్రిపురరెడ్డి, కాశిరెడ్డి, మల్లికార్జున్, వెంగళరెడ్డి, సుబ్రహ్మణ్యం, బాబూరావు, కోటయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని రాజంపల్లి సమీపంలో వెలసిన శ్రీ గొౖడ్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వరంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య, సర్పంచ్‌లు మూల రమణారెడ్డి, పాలగిరి రామాంజనేయరెడ్డి, పొందుగుల వెంకటరెడ్డి, అంగిరేకుల ఆదినారాయణ, తిరుమలనాథస్వామి మాజీ చైర్మన్ దుద్దెల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ దండా రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ సొంటి నాగార్జునరెడ్డి, నాయకులు వెన్నా శివకష్ణారెడ్డి, గాలి రమణారెడ్డి, కాసు వెంకటరెడ్డి, నరాల రామచంద్రుడు, వల్లెల ఈశ్వరరెడ్డి, కొండగురవయ్య, మేకల కాశయ్య పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: పవిత్ర తిరమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం స్థానిక మిల్లంపల్లి వేణుగోపాల స్వామి ఆలయం వెళ్లే దారిలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున్న టెంకాయలు కొట్టి బాబు చేస్తున్న పాపాలు రాష్ట్ర ప్రజలపై పడనీయకుండా చూడమని వేడుకున్నారు. వైఎస్సార్ సీపీ నేత ఒంగోలు మూర్తిరెడ్డి, నాయకులు ఎం.బాలగురవయ్య, ఎం.ఆదిశేషు, ఏకుల ముసలారెడ్డి, ఆర్.అరుణాబాయి, రోషిరెడ్డి, ఒ.సుబ్బారెడ్డి, బి.బాలచెన్నయ్య, పబ్బిశెట్టి శ్రీనివాస్, చెంగళ నాగయ్య పాల్గొన్నారు.


పెద్దదోర్నాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ముండ్లమూరు: నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


దొనకొండ: పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


త్రిపురాంతకం: అమ్మవారి ఆలయం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు